క్లుప్తంగా

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



ఫోన్ అందజేస్తున్న సీఐ రాజ్‌కుమార్‌గౌడ్

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీ హనుమాన్ బస్తీకి చెందిన సాయికుమార్ పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఆదివారం పోలీసులు పట్టుకుని అప్పగించారు. ఫోన్ పోగొట్టుకున్నట్లు బాధితుడు టూటౌన్‌లో ఫిర్యాదు చేశాడు. బ్లూకోర్ట్ సిబ్బంది లవన్‌కుమార్, శ్రీనివాస్ ఆరా తీసి ఎట్టకేలకు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్‌ను బెల్లంపల్లిరూరల్ సీఐ రాజ్‌కుమార్‌గౌడ్‌తో సాయికుమార్‌కు అందజేశారు. ఎస్సై రవికుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్విజ్‌పోటీల్లో ప్రతిభ కనబర్చాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న భవాని

బెల్లంపల్లిరూరల్: కాంగ్రెస్ ఆధ్వర్యంలో జూన్ 18న నిర్వహించే రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో యువత పాల్గొని ప్రతిభ కనబర్చాలని పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి చొప్పదండి భవాని పేర్కొన్నారు. మండలంలోని బుధాకుర్దు గ్రామంలో ఆదివారం క్విజ్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీల్లో గెలుపొందిన వారికి లాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ఎలక్ట్రిక్ స్కూటీతోపాటు వివిధ బహుమతులు అందజేస్తారని పేర్కొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి



మాట్లాడుతున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్

చెన్నూర్: బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి అందుగుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ అధ్యక్షతన పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయాలన్నారు. నియోజకవర్గ కన్వీనర్ అక్కల రమేశ్, పట్టణ ఉపాధ్యక్షుడు పెండ్యాల శ్రీకాంత్, నాయకులు గండు రాజు, వంశీగౌడ్, జనార్దన్, రాములు, జగన్, రమేశ్ పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ

తాండూర్: మండలంలోని గోపాల్‌రావు నుంచి కాసిపేట గ్రామానికి వెళ్లేదారిలో కల్వర్టు నిర్మాణ పనులను ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు రూ.8 లక్షలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ హయాంలో గ్రామాల్లో సమస్యలు పరిష్కారమై అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని సూచించారు. సర్పంచ్ అప్ప రమేశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'మాల కులస్తుల సంక్షేమానికి కృషి'

రామకృష్ణాపూర్: మాల కులస్తుల సంక్షేమానికి మాలలంతా సమష్టిగా కృషి చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గజ్జెల్లి లక్ష్మణ్ అన్నారు. పట్టణంలో ఆదివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ మాల సంఘం సమావేశం నిర్వహించారు. మాలలంతా ఐక్యంగా ఉంటూ సంఘం బలోపేతానికి, సామాజిక, రాజకీయ, ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు. అనంతరం మాల సంఘం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్లాల మురళీ, ప్రధాన కార్యదర్శిగా బత్తుల శ్రీనివాస్, కోశాధికారిగా సంకె లక్ష్మణ్, గౌరవ అధ్యక్షురాలిగా జంగం కళ, ముఖ్య సలహాదారుడిగా బైరమల్ల మొగిలయ్యను ఎన్నుకున్నారు.

ఆదమరిస్తే అంతే..

- ప్రమాదకరంగా కల్వర్టులు
- శిథిలావస్థలో కొన్ని..
- ఎప్పుడు కూలుతాయోనని భయం
- జంకుతున్న ప్రజలు, వాహనదారులు



రెండో జోన్‌లోని యూపీఎస్ ముందు కల్వర్టుపై ఏర్పడిన రంధ్రం



రామన్‌కాలనీలో తొలగించిన కల్వర్టు

మందమర్రిరూరల్: మందమర్రి మున్సిపాలిటీ, సింగరేణి ప్రాంతాల్లోని వార్డుల్లో కల్వర్టులు అధ్వానంగా ఉన్నాయి. కొన్ని ప్రమాదకరంగా, మరికొన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి. కల్వర్టుల గుండా వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. వాహనదారులు ఏమాత్రం ఆదమరిచిన అందులో పడిపోయే ప్రమాదం ఉంది. శిథిలావస్థకు చేరినా కల్వర్టులు ఎప్పుడేం కూలుతాయోనని భయాందోళనకు గురవుతున్నారు.

మున్సిపాలిటీలో 16, సింగరేణి ఏరియాలో 8 వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల్లో కాలువలపై నాసిరకం పనులో కల్వర్టుల నిర్మాణం చేపట్టారు. పదేళ్ల కాలంపాటు నిలువ లేకపోతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాలనీల్లో కల్వర్టుల మధ్యలో బుంగపడింది. వాహనదారులు భయంతో వెళ్లాల్సిన పరిస్థితి. కొన్నిచోట్ల భారీ వాహనాలు కల్వర్టులపై దిగబడిన ఘటనలు అనేకం ఉన్నాయి. మూడు నెలల క్రితం రామన్‌కాలనీలోని బోరు వేయడానికి వచ్చిన వాహనం కల్వర్టులో దిగబడడంతో కూలింది. ఇప్పటివరకు కొత్త కల్వర్టు నిర్మాణం చేపట్టలేదు. దీంతో ప్రజలకు ఇబ్బంది తప్పడం లేదు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని శిథిలావస్థకు చేరిన కల్వర్టుల స్థానంలో కొత్తవి నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ ఏఈ అచ్యుత్‌ని వివరణ కోరగా కొత్త టెండర్‌లో భాగంగా రాంనగర్ కాలనీలో కల్వర్టు పనులు పూర్తి చేస్తామన్నారు. శిథిలావస్థలో ఉన్న కల్వర్టులను గుర్తిస్తామని తెలిపారు.

కల్వర్టు నిర్మించండి



రామన్‌కాలనీలో బోరు వేసేందుకు మూడు నెలల క్రితం వాహనం వచ్చింది. శిథిలావస్థలో ఉన్న కల్వర్టులో దిగబడింది. కొత్త కల్వర్టును నిర్మించడం లేదు. కాలువ గుండా మురుగునీరు వెళ్లడానికి మున్సిపల్ అధికారులు కల్వర్టులోని వ్యర్థాన్ని తొలగించారు. దుర్వాసన రావడంతో ప్రజలకు ఇబ్బందిగా ఉంది. అధికారులు చొరవ చూపి కొత్త కల్వర్టు నిర్మించాలి.
– మేడి అర్చన, రామన్‌కాలనీ, మందమర్రి

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



శ్రీరాంపూర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న టీడీపీ నాయకులు



మందమర్రిరూరల్: ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సమ్మయ్య, తదితరులు

శ్రీరాంపూర్: మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ బస్టాండ్‌లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు తలారి రాజు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం టీఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి కుంచె భూపతి, పెద్దపల్లి శంకర్ తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని పేర్కొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు జక్కుల రాజేశం, పవన్‌కుమార్, కమతం సతీశ్ పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. పార్టీ మహిళా నాయకురాలు కొయ్యడ పద్మ నాయకులు మల్లికార్జునరావు, జగదీశ్, మురళీధర్, ఆవుల సుధాకర్, పెంటయ్య, సుంకరి భూమన్న పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు జక్కుల సమ్మయ్య.. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు రాజిరెడ్డి, రవికుమార్, శంకర్, మమత, శ్యామ్, హరి, స్వామి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామకృష్ణాపూర్: పట్టణంలోని కాకతీయకాలనీకి చెందిన ఎల్కపెల్లి మోషె ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా అతని కుటుంబానికి సింగరేణి వైద్యుడు, జీఎస్‌ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాజరమేశ్ ఆదివారం రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అకనపల్లి సురేశ్, ఉప్పులపు సురేశ్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి



రామకృష్ణాపూర్: మాట్లాడుతున్న నాయకులు

రామకృష్ణాపూర్: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, ఇన్‌చార్జ్ గాండ్ల సమ్మయ్య పిలుపునిచ్చారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆదివారం సమీక్ష సమావేశాలు నిర్వహించారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం బీఆర్‌ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలందరికీ వివరించాల్సిన బాధ్యత ప్రతీ బీఆర్‌ఎస్ కార్యకర్తపై ఉందని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, కౌన్సిలర్లు జాడిశ్రీనివాస్, అనిల్, ఉమాదేవి, పనాస రాజు తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో ఆదివారం గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి వారిని సమాయత్తం చేశారు. దశాబ్ది ఉత్సవాల సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజ్, రాంలాల్‌గిల్డా, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎండలో బస్సుకోసం చూస్తున్న ప్రయాణికులు



నిరుపయోగంగా బస్‌షెల్టర్

బస్సు ఎక్కాలన్నా.. దిగాలన్న ఎండలోనే!

దండేపల్లి: మండలంలోని మేదరిపేట బస్టాప్ వద్ద ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ఈ బస్టాప్ సుమారు 20 గ్రామాల కూడలి, 20 గ్రామాల వారు, మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్ వైపు వెళ్లాలన్న ఇక్కడి నుంచే తమ ప్రయాణం సాగించాల్సి ఉంటుంది. ఈ బస్టాప్ వద్ద సౌకర్యాల లేమితో ప్రయాణికులు ఎండలోనే బస్సు ఎక్కుతూ, దిగుతూ అవస్థలు పడుతున్నారు. కనీసం చలువ పందిళ్లు లేవు. దుకాణాల ముందు, టేలాల ముందు నిలబడి ఉంటున్నారు. ఉన్న ఒక చిన్న బస్‌షెల్టర్ నిరుపయోగంగా ఉంది.

ఆధ్యాత్మికం: పోటెత్తిన భక్తజనం



చెన్నూర్: పట్టణంలోని మదన పోచమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు పోటెత్తారు. పట్టణ ప్రజలు, వివిధ ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కోలాహలంతో ఆలయం సందడిగా మారింది.

పోచమ్మకు మొక్కు..



భీమిని: కన్నెపల్లి మండలం జన్కాపూర్ పంచాయతీ పరిధిలోని ఎల్లారం పోచమ్మకు భక్తులు మొక్కు చెల్లించుకున్నారు. ముందుగా స్థానిక గుండాల్లో పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. కోళ్లు, మేకలు బలిచ్చి చల్లంగా తల్లీ అని వేడుకున్నారు. వంటావార్పు చేసుకుని సహపంక్తి భోజనాలు చేసుకున్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం



నస్పూర్‌లో ప్రారంభిస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు

- మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు

నస్పూర్: అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు తెలిపారు. ఆదివారం ఆయన పట్టణంలోని 15 వ వార్డు సంగం మల్లయ్య పల్లెలో ఇంటింటికీ తిరుగుతూ అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయో లేదో అని అడిగి తెలుసుకున్నారు. కాలనీలో సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. 10 వార్డులోని వినూత్న కాలనీ, శ్రీపాద కాలనీలో సీఎస్‌ఆర్ నిధులు రూ.8.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సుబ్బయ్య, కౌన్సిలర్లు తిరుపతి, ప్రకాశ్‌రెడ్డి, మహేశ్, టీబీజీకేఎస్ నాయకులు సురేందర్‌రెడ్డి, అన్నయ్య, నాయకులు పవన్‌కుమార్, భీమయ్య, రాజేశం, రఫిక్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సినిమాలు



మంచిర్యాల
జెమిని సినిమా స్క్రీన్ 1: మేమ్ ఫేమస్/బిచ్చగాడు 2
జెమిని సినిమా స్క్రీన్ 2: 2018/మళ్లీపెళ్లి/మెన్ టూ
శ్రీనివాస: బిచ్చగాడు 2
వెంకటేశ్వర: మళ్లీ పెళ్లి
లక్సెట్టిపేట
మహానంద: బిచ్చగాడు 2
జన్నారం
రాఘవేంద్ర: బిచ్చగాడు 2
బెల్లంపల్లి
రామకృష్ణ: మేమ్ ఫేమస్
బాలాజీ: బిచ్చగాడు 2
చెన్నూర్
శ్రీనివాస: బిచ్చగాడు 2
- మంచిర్యాలటౌన్

కమీషన్ల కోసమే పైప్‌లైన్ మార్పు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్



మాట్లాడుతున్న రఘునాథ్

దండేపల్లి: గూడెం ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ మార్పు కమీషన్ల కోసమే తప్ప, రైతులకు మేలు చేసేందుకు కాదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ఆరోపించాడు. మండలంలోని ముత్యంపేట ఏఎల్‌ఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పైప్‌లైన్ పునర్నిర్మాణంలో కొత్త పైపులు వాడకుండా, పాత పైపులు వేయడంపై మండిపడ్డారు. ఇప్పటికే నాణ్యత లోపించడంతో లెక్కలేనన్ని సార్లు లీకయ్యాయని, రైతులు ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. ప్రస్తుతం నాలుగు కి.మీ మేర జీఆర్‌పీ పైప్‌లైన్ తొలగించి, దాని స్థానంలో ఎక్కడో తొలగించిన ఎమ్మెఎస్ పైపులు ఇక్కడకు తెచ్చివేస్తే, అవి ఎన్ని రోజులు ఆగుతాయని ప్రశ్నించారు. ఎన్నికలు దగ్గరపడుతుండటంతో రైతులను మభ్యపెట్టేందుకే పైప్‌లైన్ పునర్నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. పైప్‌లైన్ పునర్నిర్మాణంలో కొత్త ఎమ్మెఎస్ పైపులు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

బీజేపీతోనే మెరుగైన పాలన

తాండూర్: బీజేపీ ప్రభుత్వంతోనే ప్రజలకు మెరుగైన పాలన అందుతోందని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మెన హరీశ్‌గౌడ్ అన్నారు. తాండూర్ మండల బీజేపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు రామగొని మహీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందన్నారు. మోదీ 9 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న తరుణంలో ఈనెల 30 నుంచి జూన్ 30 వరకు గ్రామాల్లో మహాజన్ సంపర్క్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు తెలిపారు. తాండూర్ మండలంలోని ఎస్సీ, ఎస్టీలకు భూములు ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఐబీ కేంద్రంలో సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు, మండలంలో 108 అంబులెన్స్ మంజూరుకు తీర్మానం చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ సంతోష్‌కుమార్, నాయకులు విజయ్‌కుమార్, శేషగిరి, సుధీర్, చిరంజీవి, తుకారాం, భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ప్రజాగర్జన' విజయవంతం చేయండి



బెల్లంపల్లిరూరల్: పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



తాండూర్: పోస్టర్ ఆవిష్కరిస్తున్న చంద్రశేఖర్

బెల్లంపల్లిరూరల్/తాండూర్: సీపీఐ ఆధ్వర్యంలో భద్రాది కొత్తగూడెంలో జూన్ 4న నిర్వహించే పార్టీ ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ కోరారు. బెల్లంపల్లి మండలం రంగపేట, తాండూర్ మండల కేంద్రంలో సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఇంటింటికీ సీపీఐ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకున్నామని అన్నారు. సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా, నాయకుడు కె.నారాయణ, రాష్ట్ర రథసారధి సాంబశివరావు, ముఖ్య నేతలు హాజరవుతారని తెలిపారు. ప్రజలు, కార్మికులు, మేధావులు, కర్షకులు పాల్గొనాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాజేశం, మండల కార్యదర్శి సంతోష్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి మొగిళి, మండల సహాయ కార్యదర్శి గోమాస గంగారాం, నాయకులు సహదేవరావు, దుగుట తిరుపతి, జూపాక సరోజ, తిరుమల్, ప్రసాద్, మానస, ఆనంద్, నర్సమ్మ, లక్ష్మి, మహేశ్, ఆనంద్, ప్రహలాద్, సన్యాసి, బాపు, భీమేష్, రాజు, భీమన్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

30న పూజ సామగ్రి విక్రయానికి వేలం

చెన్నూర్: పట్టణంలోని మదన పోచమ్మ ఆలయంలో పూజ, కిరాణ, శీతలపానీయాలు, ఆట వస్తువుల విక్రయానికి ఈనెల 30న ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఈవో ముక్త రవి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ఈ వేలంలో వ్యాపారులు పాల్గొనాలని కోరారు. వేలం ద్వారా సొంతం చేసుకున్న వ్యాపారులు జూలై 1, 2023 నుంచి 30 జూన్ 2024 వరకు సామగ్రి విక్రయానికి గడువు ఉంటుందని పేర్కొన్నారు.

మురుగునీరు తొలగించరూ..



మంచిర్యాలటౌన్: పట్టణంలోని హైటెక్‌సిటీ కాలనీలోని రోడ్డు నంబర్ 27లో గతనెల రోజులుగా డ్రెయినేజీ నీరు లీకేజీ అయి రోడ్డుపై నిలుస్తోంది. కాలనీలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాత్ నివాసంతోపాటు, పార్టీ జిల్లా కార్యాలయం ఉంది. అక్కడే ఈ మురుగు నీరు నిల్వ ఉంటుంది. బీజేపీ నాయకులు పలుమార్లు మున్సిపల్ కమిషనర్, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. రోగాల బారిన పడకముందే మురుగు నీరు వెళ్లేలా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మజ్జిగ పంపిణీ

మందమర్రిరూరల్: మందమర్రి మార్కెట్ ఏరియాలో జెడ్పీ హైస్కూల్‌లో 1990–91 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వవిద్యార్థులు ఆదివారం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని సీఐ మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. మండుటెండలో మజ్జిగ పంపిణీ చేస్తున్న పూర్వ విద్యార్థులను సీఐ అభినందించారు. జెడ్పీహెచ్‌ఎస్ (బాయ్స్) పూర్వ విద్యార్థులు ఉన్నారు.